క్లుప్తంగా

ఏవీఎన్‌లో మహాకవి శ్రీశ్రీ జయంతి



శ్రీశ్రీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఏవీఎన్ కళాశాల అధ్యాపకులు

డాబాగార్డెన్స్ : ఏవీఎన్ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో మహాకవి శ్రీశ్రీ (శ్రీరంగం శ్రీనివాసరావు) జయంతి నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఎం. సింహాద్రినాయుడు పాల్గొని శ్రీ శ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీశ్రీగా పేరుగాంచిన శ్రీరంగం శ్రీనివాసరావు మహాప్రస్థానం వంటి రచనతో తెలుగు సాహిత్యం దశదిశను మార్చిన గొప్ప కవి అన్నారు. ఆయన ఏవీఎన్ కళాశాలలో డిమాన్‌స్ట్రేటర్‌గా పని చేయడం మనకు గర్వకారణమన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి. కృష్ణకుమారి, డీన్ జి. శంకర్‌నారాయణ, తెలుగు విభాగాధిపతి పి. వెంకటరత్నం, తెలుగు అధ్యాపకురాలు డి. గాయత్రి, డాక్టర్ ఎ. అర్చన, ఇంగ్లీషు విభాగాధిపతి రజని, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

తిక్కవానిపాలెంలో సేవా కార్యక్రమాలు



భక్తులకు పుచ్చకాయ ముక్కలు అందజేస్తున్న స్వామి వివేకానంద సంస్థ సభ్యులు

డాబాగార్డెన్స్ : తిక్కవానిపాలెం గ్రామ దేవతల పండగను పురస్కరించుకుని స్వామి వివేకానంద స్వచ్ఛంద సంస్థ మంగళవారం భక్తులకు ఉచితంగా ప్రసాదం పంపిణీ చేయడంతో పాటు పుచ్చకాయ ముక్కలను సంస్థ సభ్యులు పంపిణీ చేశారు. ప్రతి ఏడాది తిక్కవానిపాలెం గ్రామదేవతల పండగలకు ప్రసాదం అందజేయడం ఆనవాయితీ అని సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు తెలిపారు. దానయ్య, భానోజీరావు, ఉమ్మడి ఎల్లాజీ, నల్లరాజు, కనక మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సరిపడినంత తాగునీరు అందించాలి



ఉన్న ఒక్క వాటర్ బాటిల్ ఖాళీ అయిందని చూపుతున్న న్యాయవాది సత్యనారాయణ

అల్లిపురం : తీవ్రమైన వేసవి కావటంతో జిల్లా కోర్టులో సరిపడినంత మంచినీరు లేక కక్షిదారులు, న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. బార్ అసోసియేషన్ సభ్యులు ఏర్పాటు చేసిన 20 లీటర్ల బాటిల్ పెట్టిన గంటలోనే ఖాళీ అయిపోతుండడంతో తగిన ఏర్పాట్లు చేయాలని పలువురు న్యాయవాదులు కోరుతున్నారు. ప్రతి రోజు వేలల్లో కక్షిదారులు, పోలీసులు, న్యాయవాదులు కోర్టుకు వస్తుంటారు. వారికి తాగునీరు లేక క్రిమినల్ కోర్టు బిల్డింగ్‌లోను, కొత్త కోర్టుల్లోను ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చేపట్టాలని సీనియర్ న్యాయవాది పాకా సత్యనారాయణతో పాటు పలువురు న్యాయవాదులు అసోసియేషన్ ప్రతినిధులను కోరారు.

మరోసారి సేవ చేసే భాగ్యం కల్పించండి

- చంద్రబాబు, పవన్ కల్యాణ్‌ను నమ్మొద్దు
- దక్షిణ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్
- 36వ వార్డులో విస్తృత ప్రచారం



చిన్నారిని ఎత్తుకుని ప్రచారం చేస్తున్న వాసుపల్లి గణేష్‌కుమార్



ఫ్లకార్డులతో వాసుపల్లికి స్వాగతం పలుకుతున్న ముస్లింలు



వాసుపల్లికి హారతులు పట్టేందుకు సిద్ధంగా ఉన్న మహిళలు

డాబాగార్డెన్స్ : నియోజకవర్గంలో సేవ చేసే భాగ్యాన్ని మరోసారి కల్పించాలని వైఎస్సార్‌సీపీ దక్షిణ అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ ఓటర్లను అభ్యర్థించారు. 36వ వార్డు కార్పొరేటర్ మాసిపోగు మేరీజోన్స్, వార్డు నాయకుడు మాసిపోగు రాజు సంయుక్త ఆధ్వర్యంలో వార్డులో రెండో రోజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డు పరిధి సాలిపేట నుంచి చేపట్టిన ప్రచారంలో వాసుపల్లితో పాటు పార్టీ దక్షిణ నియోజకవర్గ పరిశీలకుడు ద్రోణంరాజు శ్రీవత్సవ్ పాల్గొన్నారు. ముందుగా మెయిన్‌రోడ్డులో గల ఆంజనేయ స్వామికి పూజలు చేశారు. ప్రచారంలో నాయకులకు మహిళలు హారతులు పట్టారు. ఏవీఎన్ కళాశాల డౌన్ రోడ్డులో వాసుపల్లి టైలరింగ్ చేసి వినూత్న ప్రచారం చేశారు. ఈ సందర్భంగా టైలర్లు వాసుపల్లికే మా ఓటు అంటూ తమకు ఆయన ఎన్నో సేవలందించారని కొనియాడారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ 36వ వార్డులో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.

ప్రతిపక్షాల కుట్రలు తిప్పికొట్టేందుకు ప్రజలు సిద్ధం..

పగటి వేషగాళ్లలా వస్తున్న ప్రతిపక్ష నాయకుల కుట్రలను తిప్పికొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. 36వ వార్డు ప్రచారంలో ఆయన ప్రజలను కలుసుకుని ఓటు అభ్యర్థించారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ బూటకపు హామీలు నమ్మొద్దని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎంత మంది కలిసి వచ్చినా జగనన్నను ఓడించలేరని తెలిపారు. సీఎం జగన్ ప్రచారంలో ఆయనకు వస్తున్న ఆదరణను చూసి ప్రతిపక్ష నాయకులు ఓర్వలేకపోతున్నారన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేసే చిత్తశుద్ధి లేని ప్రతిపక్ష నాయకులు ఎన్నికల



ప్రచారంలో పెద్దాయన ఆశీర్వాదం తీసుకుంటున్న వాసుపల్లి గణేష్‌కుమార్

సమయంలోనే కనిపిస్తారని దుయ్యబట్టారు. అటువంటి వారికి ఓటుతోనే బుద్ధి చెప్పాలని ప్రజలకు హితవు పలికారు.

జగనన్న సంక్షేమ పథకాలు 90 శాతం ప్రతి ఇంటికి చేరాయన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రజలకు చేసిన మంచి పనుల వల్లే ఎక్కడికి వెళ్లినా ప్రజలు తమకు బ్రహ్మరథం పడతున్నారని ఆనందం వ్యక్తం చేశారు. పరిశీలకుడు ద్రోణంరాజు శ్రీవత్సవ్ మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ ఫలాలు చూసి అభివృద్ధికి ఓటేయాలన్నారు. నియోజకవర్గ పరిధిలో వాసుపల్లి గణేష్‌కుమార్ ప్రజాదర్బార్‌ల ద్వారా నేరుగా సమస్యలు తీర్చగలిగారని చెప్పారు. ఎంపీగా బొత్స ఝాన్సీ, ఎమ్మెల్యేగా వాసుపల్లి గణేష్ కుమార్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గంపల గిరిధర్, మూగి శ్రీనివా



ప్రచారంలో భాగంగా దుకాణదారుల మద్దతు కోరుతున్న వాసుపల్లి, శ్రీవత్సవ్

సరావు, మాజీ కార్పొరేటర్ చింతపల్లి పోతురాజు (పులి), రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి ఖాజావల్లీ, షేక్ రఫీ, షబ్బీర్, గౌస్, అలీమ్, నజీర్, రమణమ్మ, కాకి పద్మ, రమణి, భాను, విజయ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

జగన్‌తోనే.. జనం

వైఎస్సార్‌సీపీలోకి కొనసాగుతున్న చేరికలు



పార్టీలో చేరిన రైల్వే క్వార్టర్స్ స్థానికులతో వాసుపల్లి గణేష్‌కుమార్

డాబాగార్డెన్స్ : జీవీఎంసీ 30వ వార్డు కోడిపండ్యాల వీధికి చెందిన 30 మందికి పైగా స్థానికులు గరికిన కొండబాబు ఆధ్వర్యంలో వాసుపల్లి గణేష్‌కుమార్ సమక్షంలో పార్టీలో చేరారు. వి. రాంబాబు, కె. ఎల్లాజీ, డి. తాతారావు, గరికిన చిన్న, మేరీ రాజు, రాధాకృష్ణ, దుర్గాప్రసాద్, కందాల జాను తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన రైల్వే క్వార్టర్స్ స్థానికులు..

జీవీఎంసీ 32వ వార్డు రైల్వే క్వార్టర్స్‌కి చెందిన పలువురు స్థానికులు తుపాకుల సోమేష్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. నవీన్, అభిషేక్, పండు వెంకట్రావు, ఎల్లాజీ, కనకరాజు, సాయి, వెంకటేష్, సరస్వతి, లావణ్య, రమాదేవి, శాంతి, మహాలక్ష్మి తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.

వాసుపల్లికి పెరుగుతున్న మద్దతు

అల్లిపురం : వాసుపల్లి గణేష్‌కుమార్‌కు రోజురోజుకు మద్దతు పెరుగుతోంది. ఆయన సమక్షంలో పలువురు నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకుంటున్నారు.



పార్టీలో చేరిన 30వ వార్డు స్థానికులు

34వ వార్డు నుంచి..

మహేష్‌బాబు అభిమాని బీజీహెచ్ అప్పారావు ఆధ్వర్యంలో కొబ్బరితోటకు చెందిన 60 మంది జనసేన యువత పార్టీలో చేరారు.

30వ వార్డు నుంచి..

బీసీ సెల్ నగర కార్యదర్శి మానేపల్లి రమణి ఆధ్వర్యంలో అఫీషియల్ కాలనీకి చెందిన 50 మంది జనసేన యువత పార్టీలో చేరారు.

33వ వార్డు నుంచి..

వార్డు పార్టీ ప్రతినిధులు గైరమ్మ, జి.నారాయణరెడ్డి ఆధ్వర్యంలో బంగారుమెట్ట ప్రాంతానికి చెందిన సుమారు వంద మంది మహిళలు, యువత పార్టీలో చేరారు.

37వ వార్డు నుంచి..

వారు పార్టీ ప్రతినిధి గరికిన అనిల్ ఆధ్వర్యంలో జాలారిపేటకు చెందిన జనసేన యవత పార్టీలో చేరారు.

పార్టీలో చేరిన ఆది ఆంధ్ర యువజన సంఘం ప్రతినిధులు..

పార్టీ ప్రతినిధి అశోక్ శ్రావణ్ ఆధ్వర్యంలో నియోజకవర్గానికి చెందిన ఆది ఆంధ్ర యువజన సంఘం



34వ వార్డు కొబ్బరితోట జనసేన యువతతో వాసుపల్లి



30వ వార్డు అఫీషియల్ కాలనీకి చెందిన జనసేన యువతతో వాసుపల్లి

నుంచి 100 మంది పార్టీలో చేరారు.

వెంకటేశ్వరమెట్ట గౌరీ మహిళా సంఘం పార్టీలో చేరిక..

33వ వార్డు పార్టీ ప్రతినిధులు ముత్తాబత్తుల రమేష్, బుద్ద గోపాలకృష్ణ ఆధ్వర్యంలో వెంకటేశ్వర మెట్టకు చెందిన వెంకట గౌరీ మహిళా సంఘం సభ్యులు వంద మంది పార్టీలో చేరారు.

వాసుపల్లికి జై కొట్టిన యువత..

కొత్తగా ఓటు నమోదు చేసుకున్న యువత వాసుపల్లికి జై కొడుతున్నారు. మంగళవారం సాయంత్రం వాసుపల్లిని మర్యాదపూర్వకంగా కలసి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి తమ విద్యకు ఆర్థికంగా భరోసా కల్పించారన్నారు. స్థానికంగా వాసుపల్లికి మద్దతు తెలియజేస్తామన్నారు.



శ్రీ వెంకట గౌరీ మహిళా మండలి సభ్యులతో వాసుపల్లి గణేష్‌కుమార్



వాసుపల్లికి మద్దతు ప్రకటిస్తున్న ఆది ఆంధ్ర యువజన సంఘం మహిళలు



వాసుపల్లికి మద్దతు తెలియజేస్తున్న కొత్తగా ఓటు హక్కు వచ్చిన యువతులు

ప్రాంగణ ఎంపికలో 79 మంది విద్యార్థినుల ఎంపిక

డాబాగార్డెన్స్ : విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన మెగా జాబ్ డ్రైవ్‌లో 79 మంది విద్యార్థినులు ఎంపికైనట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. మంజుల తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెగా జాబ్ డ్రైవ్‌లో అపోలో ఫార్మసీ, ఎస్‌బీఐ కార్డు, ఐసీఐసీఐ బ్యాంక్, డైకిన్, ఏషియన్ ఆటో, ఎన్ఎస్ ఇన్‌స్ట్రుమెంట్స్ తదితర కంపెనీలు పాల్గొన్నాయని చెప్పారు. 124 మంది అభ్యర్థులు జాబ్‌డ్రైవ్‌లో పాల్గొనగా, 79 మంది విద్యార్థులు ఎంపికైనట్టు చెప్పారు. అనంతరం ఆయా కంపెనీల హెచ్‌ఆర్‌లు తమ అభిప్రాయాలు, అవసరమైన నైపుణ్యాలు వివరించారు. జాబ్‌డ్రైవ్‌లో జేకేసీ కో ఆర్డినేటర్ డి. అరుణపద్మ, జేకేసీ మెంటార్ డి. ప్రజ్ఞ తదితరులు పాల్గొన్నారు.

3 నుంచి విద్యార్థులకు మనోవికాస శిక్షణ శిబిరం

డాబాగార్డెన్స్ : పాతనగరం రాజప్పనాయుడు వీధిలో గల గీతా ప్రచార సమితి కార్యాలయంలో 21వ బాల బాలికల మనోవికాస శిక్షణ శిబిరం మే 3 నుంచి నిర్వహించనున్నట్టు అధ్యక్షుడు చావలి విశ్వేశ్వరరావు, చైర్‌పర్సన్ డి. కనకవల్లి ఒక ప్రకటనలో తెలిపారు. 10 రోజుల పాటు నిర్వహించే ఈ శిబిరం ప్రతిరోజూ ఉదయం 6.30 నుంచి 11 గంటల వరకు ఉంటుందని, 8 నుంచి 16 ఏళ్లలోపు వారు మాత్రమే ఈ శిబిరానికి అర్హులని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఎవరైనా పాల్గొనవచ్చన్నారు. యోగ విద్య, ధ్యానం, గీతా పారాయణ, దేశభక్తి, ఆధ్యాత్మిక పాటలు, చిత్రలేఖనంతో పాటు వివిధ అంశాలపై శిక్షణ ఉంటుందన్నారు. శిక్షణలో పాల్గొనదలిచే వారు 9603983272 నంబర్‌లో మే 1వ తేదీలోగా పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

వర్క్‌షాప్‌లతోనే మేలైన నైపుణ్యం

మహారాణిపేట : క్లినికల్ ట్రయల్స్, రీసెర్చి స్టడీస్ నిర్వహణలో ఉత్తమ పద్ధతులు అలవాటు చేసుకోవాలని ఆంధ్రా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.బుచ్చిరాజు అన్నారు. మంగళవారం కాలేజీలో పోస్ట్ గ్రాడ్యుయేట్ల కోసం వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బుచ్చిరాజు మాట్లాడుతూ వర్క్‌షాప్‌ల ద్వారా శాస్త్రీయ ప్రమాణాలకు కట్టుబడి జ్ఞానం, నైపుణ్యం పెంపొందించుకోవాలన్నారు. కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.అశోక్‌కుమార్ మాట్లాడుతూ వైద్య పరిజ్ఞానం పెంపొందించడంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ల పాత్ర కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో మైక్రోబయాలజీ విభాగానికి చెందిన డాక్టర్ జ్యోతి పద్మజ, ఫార్మకాలజీ విభాగాధిపతి డాక్టర్ డి. శ్యామల, ప్రొఫెసర్ డాక్టర్ కె. హిమబిందు, వర్క్‌షాప్ పోస్ట్ గ్రాడ్యుయేట్లు పాల్గొన్నారు.

రత్నాబాయి సేవలు నిరుపమానం



రత్నాబాయి దంపతులను సత్కరిస్తున్న సమాచార శాఖ ఆర్‌జేడీ మణిరామ్

మహారాణిపేట : సమాచార కేంద్రంలో సుదీర్ఘకాలం లైబ్రేరియన్‌గా సేవలందించిన డి.ఝాన్సీ రత్నాబాయి సమాచార శాఖకు గుర్తింపు తెచ్చారని ఆ శాఖ ఆర్‌జేడీ వి.మణిరామ్ ప్రశంసించారు. మంగళవారం ఆమె పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 32 సంవత్సరాల సర్వీసులో ఆమె ఎప్పుడూ సంయమనంతో విధులు నిర్వహించే వారని తెలిపారు. డాక్టరేట్ చేసేవారికి, పోటీ పరీక్షలకు హాజరయ్యే వారికి అవసరమైన విజ్ఞాన గ్రంథాలు అందుబాటులో ఉంచి అందరి మన్ననలు పొందారని తెలిపారు. అనంతరం ఝాన్సీ దంపతులను ఘనంగా సత్కరించారు. విశ్రాంత జేడీ పైడి గోవిందరావు, విశ్రాంత ఆర్జేడీ ఆర్.త్యాగరాజు, విశ్రాంత ప్రాంతీయ సమాచార ఇంజినీర్ పి. వెంకటప్పారావు, విశ్రాంత ఉప సంచాలకులు ఎ.బాబ్జీ, ఇన్‌చార్జి ఉప సంచాలకులు ఎస్.వి.రమణ, విజయనగరం ఏడీ డి.రమేష్, అనకాపల్లి డీపీఆర్‌వో డి.సాయిబాబా, పర్యవేక్షకులు జి.వి.ఎస్.ప్రసాద్, పలు జిల్లాల సమాచార శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రచార పర్వం



33వ వార్డులో ప్రచారం చేస్తున్న బోర శ్రీనివాసరెడ్డి తదితరులు



29వ వార్డులో ప్రచారం చేస్తున్న మండల అధ్యక్షుడు పీతల వాసు

వైఎస్సార్‌సీపీ ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మి, ఎమ్మెల్యేగా వాసుపల్లి గణేష్‌కుమార్‌ని గెలిపించాలంటూ పార్టీ మండల అధ్యక్షులు, కార్పొరేటర్లు, నాయకులు మంగళవారం ప్రచారం చేశారు. అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే సీఎం జగనన్ననే మళ్లీ గెలిపించుకోవాలని ఓటర్లను అభ్యర్థించారు.

డాబాగార్డెన్స్/అల్లిపురం/మహారాణిపేట



పార్టీ శ్రేణులతో కలిసి 30వ వార్డులో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ కోడూరు అప్పలరత్నం



39వ వార్డులో ప్రచారం చేస్తున్న మండల అధ్యక్షురాలు కొల్లి సింహాచలం



32వ వార్డులో గడప గడపకు వెళ్లి ప్రచారం చేస్తున్న వార్డు నాయకురాలు వాసుపల్లి బంగారమ్మ



కొడమంచిలి శ్రీను, పిల్లి శివ, పాల్తేటి శివ తదితరులతో కలిసి 33వ వార్డులో ప్రచారం చేస్తున్న పాల శ్రీహరిరెడ్డి, యల్లంకి చిన్నమ్మలు

అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు

డాబాగార్డెన్స్ : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఉపసంహరణ అనంతరం దక్షిణ నియోజకవర్గంలో 16 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. వీరందరికీ మంగళవారం గుర్తులు కేటాయించారు.

అభ్యర్థి	పార్టీ పేరు	గుర్తు
కదిరి రాము	బహుజన్ సమాజ్‌వాదీ పార్టీ	ఏనుగు
గణేష్‌కుమార్ వాసుపల్లి	వైఎస్సార్‌సీపీ	ఫ్యాన్
వాసుపల్లి సంతోష్‌కుమార్	కాంగ్రెస్	హస్తం
గుంటు దుర్గాప్రసాద్	భారతీయ రాష్ట్రీయ దళ్	కంప్యూటర్
బూర శ్రీనివాసరావు	ప్రజాప్రస్థానం పార్టీ	బోట్ విత్ మ్యాన్ అండ్ సెయిల్
యర్రంశెట్టి సురేష్‌కుమార్	జైభారత్ నేషనల్ పార్టీ	బ్యాటరీ టార్చ్
రావాడ తాతారావు	నవ భారత్ నేషనల్ పార్టీ	టెలివిజన్
సీహెచ్ వంశీకృష్ణ శ్రీనివాస్	జనసేన	గాజుగ్లాస్
వంశీ కీర్తి కుమార్ బుద్ధవరపు	జాతీయ జనసేన పార్టీ	పెన్‌స్టాండ్
కె. శ్రీదేవి	జై మహాభారత్ పార్టీ	ఫ్లూట్
సూరాడ ఎల్లాజీ	సమాజ్‌వాదీ పార్టీ	సైకిల్‌పంపు
కదగల ఈశ్వరరావు	ఇండిపెండెంట్	పూసల కంఠాభరణం
కిలపర్తి మంగరత్నం	ఇండిపెండెంట్	బకెట్
దోల జగదీష్	ఇండిపెండెంట్	కత్తెర
తారకరామ్ లగిశెట్టి	ఇండిపెండెంట్	గ్యాస్ సిలిండర్
జె. బిపిన్‌కుమార్‌జైన్	ఇండిపెండెంట్	ఎన్వలప్

వాసుపల్లి వస్తే.. గోల్డ్‌సిటీగా ఓల్డ్ సిటీ

ప్రచారంలో వాసుపల్లి సతీమణి ఉషారాణి

డాబాగార్డెన్స్ : ఓల్డ్ సిటీ గోల్డ్ సిటీగా మారాలంటే దక్షిణలో మళ్లీ వాసుపల్లి గణేష్‌కుమార్‌ను గెలిపించుకోవాలని ఆయన సతీమణి ఉషారాణి ఓటర్లను అభ్యర్థించారు. టౌన్‌కొత్తరోడ్డు, పాతపోస్టాఫీస్ రోడ్డులో గల బంగారం వర్తకులను కలిసి ఫ్యాన్ గుర్తుకి ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. జగదాంబ జంక్షన్ నుంచి పాతపోస్టాఫీస్ వరకు 60 అడుగుల రోడ్డు విస్తరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. మరింత అభివృద్ధి జరగాలంటే ఎంపీగా బొత్స ఝాన్సీని, ఎమ్మెల్యేగా వాసుపల్లిని గెలిపించాలన్నారు. పార్టీ నాయకులు దొడ్డి బాపూ ఆనంద్,



పాతనగరంలో ప్రచారం చేస్తున్న వాసుపల్లి సతీమణి ఉషారాణి

వంకాయల రామ్‌కుమార్ తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

శేష జీవితం ఆనందమయం కావాలి

డాబాగార్డెన్స్ : ఉద్యోగులు పదవీ విరమణ అనంతరం శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్‌కుమార్ తెలిపారు. సంస్థ ప్రధాన కార్యాలయ సమావేశ మందిరంలో పదవీ విరమణ చేసిన ఆరుగురు ఉద్యోగులను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవీ విరమణ చేసిన ఉద్యోగుల సేవలు చిరస్మరణీయమన్నారు. కార్యక్రమంలో ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవరెడ్డి, అసిస్టెంట్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ ఆదినారాయణ, ఏఎంవోహెచ్ కిరణ్‌కుమార్, ఏవో పద్మజ, ఏపీఎంఈఎస్ఏ కార్యవర్గ సభ్యుడు అప్పలరాజు, పర్యవేక్షకులు రియాజ్,



పదవీ విరమణ చేసిన ఉద్యోగులతో నరేష్‌కుమార్

నరసింగరావు, శ్రీనివాసరావు, సన్నితో పాటు పదవీ విరమణ చేసిన ఉద్యోగులు రామ్‌ప్రసాద్, అప్పలనాయుడు, అశోక్‌కుమార్, సూరిబాబు, రామకృష్ణ, ఉమాదేవి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.